ఎస్పీకి విలేకరుల వినతి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19: ఇల్లెందులో విలేకరి సుదర్శన్‌పై గురువారం రాత్రి దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పాత్రికేయులు, పాత్రికేయ సంఘాల నాయకులు ఎస్పీ రోహిత్‌రాజుకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఎండీ షఫీ, ప్రభాకర్‌రెడ్డి, వట్టికొండ రవి, సత్యానంద్, ఇమంది ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇల్లెందులో..

ఇల్లెందు, అక్టోబర్ 19: విలేకరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యులు డీఎస్పీ కార్యాలయంలో శనివారం వినతిపత్రం ఇచ్చారు. గుర్రం రాజేశ్, ప్రసాద్, మధు, రాజేశ్, సంతోశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరులో..

మణుగూరు టౌన్, అక్టోబర్ 19: ఇల్లెందులో విలేకరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) మణుగూరు డివిజన్ అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ ఆ ధ్వర్యంలో మణుగూరు సబ్ డివిజనల్ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. కృష్ణమోహన్, శ్రీహరి, కనుకు రమేశ్, రాంరెడ్డి, దాసరి వెంకట్, మిట్టపల్లి శ్యాం, రాజేం ద్రప్రసాద్, ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆళ్లపల్లిలో..

ఆళ్ళపల్లి, అక్టోబర్ 19: విలేకరి నిట్టా సుదర్శన్‌పై జరిగిన దాడి అమానుషమని ప్రెస్‌క్లబ్ బాధ్యులు అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషనలో దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఎస్సై వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. వెంకటేశ్వర్లు, ప్రభాకర్, ఫయీం, సదా, సత్యరాజ్, శేఖర్, యోగి, ఖలీల్, శేఖర్, సతీశ్ పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

మాట్లాడుతున్న లక్కినేని సరేందర్‌రావు

టేకులపల్లి, అక్టోబర్ 19: కోయ గూడెం ఉపరితల గని భూనిర్వాసితు లకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును సింగరేణి యాజమాన్యం అమలు చేయాలని రాజకీయ, కార్మిక, ప్రజాసంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ(జేఏసీ) నాయ కుడు లక్కినేని సురేందర్‌రావు డిమాండ్ చేశారు. టేకులపల్లిలో శని వారం జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తీర్పును అమలు చేయకపోతే ఆందోళ నకు దిగుతామని హెచ్చరించారు. నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, భూక్యా దళ్‌సింగ్, ధర్మపురి వీరబ్రహ్మాచారి, డి.ప్రసాద్, జర్పుల సుందర్, గుగులోత్ రాంచందర్, చీమల సత్యనారాయణ, బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజంపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న పీవో రాహుల్, బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయం, పీవో రాహుల్

మణుగూరు టౌన్, అక్టోబర్ 19: విద్యార్థులు తర గతి గదిలోనే కాకుండా సమాజంపై కూడా అవగాహన కలిగి ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. మణుగూరు పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థులకు శని వారం పుస్తకాలను ఐటీడీఏ పీవో రాహుల్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. వారు మాట్లాడు తూ విద్యార్థుల కోసం గ్రంథాలయా న్ని ఏర్పాటు చేస్తా మని, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీవో డేవిడ్‌రాజ్, తహసీ ల్దార్ రాఘవరెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముని నాయక్, నాగేశ్వరరావు చారి, ఎంపీడీవో శ్రీనివాస్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ భద్రయ్య పాల్గొన్నారు.

క్రీడాకారుడిని అభినందించిన కలెక్టర్

మోడెం వంశీని అభినందిస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

భద్రాచలం, అక్టోబర్ 19: భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ శనివారం అభినందించారు. సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజిను సైతం కలెక్టర్ అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన వంశీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పతకాలు సాధించి ఇండియాకు కీర్తిప్రతిష్టలు తీసుకురావడం గొప్ప విష యమన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వం తరపున సహకారం ఉంటుందని క్రీడాకారు నికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శివరామ కృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జికి అభినందనలు

సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆదివాసీ అడ్వకేట్ అసోసియేషన్ బాధ్యులు

భద్రాచలం, అక్టోబర్ 19: భద్రాచలంలో జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్న మీసాల వెంకటేశ్వర్లు ఇటీవల వికారాబాద్ సీనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ విషయమై ఆదివాసీ అడ్వకేట్ అసోసియేషన్ న్యాయవాదులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి శాలువా, పూలమాలతో సత్క రించారు. ఈ సందర్భంగా అసోయేషన్ బాధ్యులు మాట్లాడుతూ.. భద్రాచలం మెజి స్ట్రేట్‌గా అనేక సేవలందించారని కొనియాడారు. అభినందనలు తెలిపిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చీమల నర్సింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్, న్యాయవాదులు చందా హనుమంతు, కీసరి శ్రీనివాసరావు, కొర్సా కృష్ణార్జునరావు, చింత సమ్మయ్య, ఊకే రవి, ధనసరి మూర్తి, చిరంజీవి, సురేశ్, కారం రమేశ్, నరేశ్, సోందే ఆన్సర్, ఇర్పా సూరిబాబు, సంజయ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, అక్టోబర్ 19: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహో మాలు, నిత్యబలిహరణం తదితర నిత్య పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసా దాలు, శేషవస్త్రాలు అందజేశారు.

మెడిసిన్ విద్యార్థినికి చెక్కు అందజేత

హర్షితకు ప్రోత్సాహక చెక్కు అందజేస్తున్న పీవో

దుమ్ముగూడెం, అక్టోబర్ 19: మండలంలోని ఆర్లగూడే నికి చెందిన పెనుబల్లి హర్షిత కు మ్రం భీం అసిఫాబాద్ జిల్లా మె డికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సా ధించింది. ఎంబీబీఎస్ చదివేందుకు ఐటీడీఏ పీవో రా హుల్ తన చాంబర్‌లో హర్షిత తల్లిదండ్రుల సమక్షంలో రూ.50 వేలు ప్రోత్సాహక చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

చంద్రుగొండ, అక్టోబర్ 19: మండల పోకలగూడెం పంచాయతీ ఇందిరమ్మ కమిటీపై అక్కడి కాంగ్రెస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే ఆదినారాయణకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తల అభీష్టానికి వ్యతిరేకంగా ఇందిరమ్మ కమిటీలో ఒకే కుటుంబానికి చెందిన వారి పేర్లు చేర్చారని ఆరోపించారు. దీనిని సరి దిద్దకపోతే పోకలగూడెంలో పార్టీ నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ధరావత్ శివ, అజ్మీర వస్రాం, మిట్టు, సుమన్, గణేష్, రవీం దర్, భద్రు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేత

బూర్గంపహాడ్, అక్టోబర్ 19: ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర సారపాక ఆధ్వర్యంలో ఐటీసీలో పనిచేస్తున్న సర్వీస్ ప్రొవైడర్ ఉద్యోగుల పిల్లలకు 2023-24 ఏప్రిల్‌లో జరిగిన పదో తర గతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు అందించారు. యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డీవీఎం.నాయుడు, సాయిరాంతో కలిసి వీటిని పంపిణీ చేశారు. జేకే దాస్, శ్యామ్‌కిరణ్, డేవిడ్ అలీవర్, రంజిత్, చాంద్‌బాషా, చెంగల్‌రా వు, ఆల్క, శ్రీలత, శైలజ, గిరిజ, పాకాల దుర్గాప్రసాద్, బసప్ప రమేశ్, తిరుపతి ఏసోబు, రామకృష్ణ, ఉమామహేశ్వరి, చైతన్య పాల్గొన్నారు.

దుకాణాల వద్ద కొలతలు తీసిన అధికారులు

భద్రాచలం, అక్టోబర్ 19: భద్రాచలం రామాలయ అభివృద్ధి నేప థ్యంలో 349 జీవో ద్వారా రూ.69 కోట్లు కేటాయించగా తాజాగా ఆలయ పరిసరాల్లోని దుకాణాలకు సంబంధించి అధికారులు కొల తలు తీసే కార్యక్రమం శనివారం చేపట్టారు. రెవెన్యూ, పంచాయతీ, దేవస్థానం సిబ్బంది దుకాణాలు, ఇళ్ల వద్దకు వెళ్లి కొలతల సేకరణ నిర్వ హించారు. మొత్తం 46 ఇళ్లకు ఈ కార్యక్రమం చేపట్టగా 12 ఇళ్ల కొల తలు సేకరించాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు.

పెద్దిపల్లి గోదావరి రేవు వేలం

చర్ల, అక్టోబర్ 19: మండలంలోని పెద్దిపల్లి గోదావరి రేవు వేలం పాటను మండల అధికారులు నిర్వహించారు. పెద్దిపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేలంలో మొత్తం ముగ్గురు పా ల్గొన్నారు. పెద్దిపల్లి గ్రామానికి చెందిన కనితి శ్రీనివాసరావు రు.6ల క్షల 80వేలకు దక్కించుకున్నాడు. ఎంపీడీవో ఈదయ్య, తహసీల్దార్ మొగిలి శ్రీనివాసరావు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ టీచర్ మృతి

పినపాక, అక్టోబర్ 19: గుండెపోటుతో అంగన్‌వాడీ టీచర్ మృతి చెందిన ఘటన మండలంలోని ఈబయ్యారం పంచాయతీ పోతిరెడ్డి పల్లిలో శనివారం చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న గడ్డం సత్యవతి (60) విధులు నిర్వహిస్తుండగా ఛాతిలో నొప్పిగా ఉందంటూ పడిపోయింది. సమాచారం అందుకున్న కుటుం బ సభ్యులు ఆమెను మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలిం చగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దహన సంస్కా రాల నిమిత్తం ఐసీడీఎస్ తరుపున రూ.20వేలను సీడీపీవో జయలక్ష్మి బాధిత కుటుంబానికి అందజేశారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

అశ్వారావుపేట, అక్టోబర్ 19: డీఎస్సీ-2024లో స్కూల్ అసిస్టెం ట్‌గా ఎంపికైన ఓ అభ్యర్థి.. తాను పనిచేసిన గురుకుల పాఠశాల అభి వృద్ధి కోసం విరాళం అందించారు. బీసీ బాలికల గురుకుల పాఠశాలలో గతంలో పీజీటీగా పనిచేసిన లావణ్య, డీఎస్సీ-2024లో స్కూ ల్ అసి స్టెంట్‌గా ఎంపికయ్యారు. తాను పనిచేసిన బీసీ గురుకుల బాలిక ల పాఠ శాల అభివృద్ధికి రూ.10వేల చెక్కును ప్రిన్సిపాల్ నిరోషకు శనివారం అందించారు. లావణ్యను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సత్కరించారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 19: మండలంలోని మామిడి గుండాల గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా లను పశు వైద్యాధికారి బానోత్ రాజేష్ వేశారు.

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19: మండలంలోని గాండ్లగూ డెం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు రేఖారాణి, ధర్మరావు, ముత్యాలు, భగవాన్య వేశారు.

నవంబర్ 4 నుంచి బీఆర్ఎస్ సమావేశాలు

మణుగూరు టౌన్, అక్టోబర్ 19: నవంబర్ 4వ తేదీ నుంచి మండలాల వారీగా బీఆర్ఎస్ సమావే శాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పార్టీ అధికారి ప్రతినిధి లకావత్ గిరిబాబు తెలిపారు. నవంబర్ 4వ తేదీన అశ్వారావుపేట మండలం, 7వ తేదీన ఇల్లెందు టౌన్, మండలం, 10వ తేదీన భద్రాచలం టౌన్, 13వ తేదీన కొత్తగూడెం టౌన్, మండలం, 16న దమ్మపేట, 19న టేకులపల్లి, 22న దుమ్ముగూడెం, 25న పాల్వంచ టౌన్, మండలం, 28న ములకల పల్లి మండలం, డిసెంబర్ 1వ తేదీన చర్ల, 4వ తేదీన లక్ష్మీదేవిపల్లి, 7వ తేదీన అన్నపురెడ్డిపల్లి, 10వ తేదీన చుంచుపల్లి, 13వ తేదీన చంద్రు గొండ, 16వ తేదీన సుజాతనగర్, 19వ తేదీన జూలూరుపాడు మండలంలో సమావేశాలు ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు.

వాహనాల టెండర్ దరఖాస్తులకు ఆహ్వానం

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 19: సింగరేణిలో వాహనాల టెండర్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జేకే ఉపరితల గనిలో, ఏరియా ఆసుపత్రిలో నాన్ ఏసీ జీప్-1, అంబులె న్స్-1కు టెండర్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను ఈ నెల 21న ఉదయం 10.00 గంటలకు జారీ చేయనున్నట్లు, వచ్చే నెల 11వ తేదీ మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరిం చనున్నట్లు వివరించారు. దరఖాస్తు ఫీజు రూ. 590ను ఫైనాన్స్ విభాగంలో చెల్లించి ఫారం తీసు కోవచ్చని తెలిపారు. టెండర్ కేటాయింపులో ఓసీ ప్రభావిత ప్రాంత వాసులకు మొదటి ప్రాధాన్యం, మాజీ కార్మికుల కుటుంబాల్లోని నిరుద్యోగులకు రెండో ప్రాధాన్యం, ఓసీ ప్రభావిత ప్రాంత నిరుద్యో గులకు మూడో ప్రాధాన్యం ఉంటుందని వివరిం చారు. మరిన్ని వివరాలకు పర్చేజ్ విభాగంలో సంప్రదించవచ్చని సూచించారు.

పేదలకు రగ్గులు, దుస్తులు పంపిణీ

పాల్వంచ రూరల్, అక్టోబర్ 19: మండలం లోని దంతెలబోర శివారు ఎర్రబోరులోని ఆదివాసీ పేదలకు పాల్వంచకు చెందిన శ్రీశక్తి ఫౌండేషన్ ప్రతి నిధులు శనివారం దుస్తులు, రగ్గులు పంపిణీ చేశారు. అనిత, ఉమ, ప్రియ, పావని, నర్సింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట నిఘాతో నేరాల నియంత్రణ

అశ్వారావుపేట, అక్టోబర్ 19: పటిష్ట నిఘాతో నేరాలను నియంత్రించాలని పోలీస్ అధికారులను పాల్వంచ డీఎస్పీ సతీశ్ కుమార్ ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన శనివారం ఆకస్మికంగా సంద ర్శించారు. కేసుల వివరాలు తెలుసుకుని, రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిం చారు. అధికారులతో మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిం చారు. ఎస్సైలు యయాతి రాజు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం డీఎస్పీ తనిఖీ

జూలూరుపాడు, అక్టోబర్ 19: స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శనివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాల న్నారు. సీఐ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయాన్ని పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో నాగయ్య

పినపాక, అక్టోబర్ 19: మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు సమయాన్ని పాటించాలని ఎంఈవో నాగయ్య అన్నారు. ఆయన శని వారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యా యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయలందరూ పాఠ దర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం టీచర్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు, తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, రిసోర్స్ పర్సన్స్ శ్రీకాంత్, విద్యాంజలి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యార్థులకు టై, షూస్

టై, షూస్ అందుకుంటున్న విద్యార్థులు

చుంచుపల్లి, అక్టోబర్ 19: మండలం లోని గరిమెళ్లపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు శని వారం టై, షూస్, బెల్టులను తెలంగాణ సీని యర్ సిటిజన్స్ అసోసియేషన్ (విద్యానగర్ కొత్తగూడెం) శనివారం అందజేసింది. అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి సురేష్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

రహదారి గుంతలకు మరమ్మతులు

రోడ్డు మరమ్మతులు చేస్తున్న పొక్లెయినర్

దుమ్ముగూడెం, అక్టోబర్ 19: భద్రాచలం టూ చర్ల ప్రధాన రహదారిలో కన్నాయిగూడెం ఆంధ్రా సరిహద్దున భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. శుక్రవారం తాజాగా వెంకటే శ్వర్లు బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అశోక్‌కుమార్ ఆంధ్రా అధికారులకు తెలిపినప్పటికీ స్పందిం చకపోవడంతో తానే స్వయంగా పొక్లెయినర్‌తో రహదారిపై పడిన గుంతలకు మరమ్మతులు నిర్వహించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 19: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రూరల్ పోలీసులు శనివారం సాయంత్రం స్వాధీనపర్చుకున్నారు. వారు తెలిపిన వివరాలు.. కిన్నెర సాని సమీపంలోని రాజాపురం వద్ద పోలీసులు వాహనా లను తనిఖీ చేస్తున్నారు. ఆటోలో 11 బస్తాల రేషన్ బియ్యం ఉండడాన్ని గమనించారు. దీనిని కిన్నెరసాని నుంచి పాల్వంచకు అప్పుల శ్రీనివాసు, బానోత్ నరేష్ కలిసి అక్రమంగా తరలిస్తున్నట్టుగా విచారణలో తేలింది. వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బియ్యం సహా ఆటోను స్వాధీనపర్చుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

గంజాయి పట్టివేత

పాల్వంచ, అక్టోబర్ 19: కేజీ గంజాయిని పట్టణ పోలీ సులు శనివారం రాత్రి పట్టుకున్నారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు, బస్టాండ్‌లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కని పించాడు. పోలీసుల తనిఖీలో కేజీ గంజాయి ఉన్న ప్యాకెట్ దొరికింది. తన పేరు ధనుష్ కుమార్ అని, ఏపీలోని సీలేరు నుంచి గంజాయితో కృష్ణా జిల్లా గుడ్లవల్లేరుకు వెళ్తున్నానని తెలిపాడు. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి

టేకులపల్లి, అక్టోబర్ 19: పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాలు.. మండలం లోని తావుర్యతండా పంచాయతీ స్టేషన్ తడికలపూడి గ్రామ రైతు దరంసోత్ సిరి, శనివారం మిర్చి తోటలో అరక కట్టి, సాయంత్రం వేళ చెట్టు కింద దుక్కిటెద్దులను కట్టేసి మేపు తున్నాడు. ఆ సమయంలో ఒక్కసారిగా ఉరుములతో కూడి న వర్షం పడింది. ఆ చెట్టుకు సమీపంలో పిడుగు పడింది. దాని ప్రభావంతో చెట్టు కింద కట్టేసిన దుక్కిటెద్దు అక్కడిక క్కడే మృతి చెందింది. మరొక దుక్కిటెద్దు, రైతు సిరి.. కొంచెం దూరంలో ఉండడంతో అపాయం తప్పింది.

కొండచిలువ హతం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19: మండలంలోని వినాయకపురం గ్రామంలో నారాయణపురం వైపు రోడ్డుపై శనివారం కొండచిలువ ప్రత్యక్షమైంది. ఇళ్లలోకి వెళ్తుందేమో నన్న భయంతో దానిని గ్రామస్తులు చంపేశారు.

సింగరేణి అధికారి మృతి

రామవరం, అక్టోబర్ 19: సింగరేణి కొత్తగూడెం ఏరి యాలోని జీకేవోసీలో డీవైఎస్ఈ ఈఅండ్ఎంగా పనిచేస్తు న్న జయరాజు(59) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి మృతిచెందారు. జీఎం శాలెంరాజు, ఎస్ వోటు జీఎం కోటిరెడ్డి, అధికారులు సంతాపం తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రారంభం

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 19: వరంగల్, నల్గొండ, ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉపాధ్యాయులు ఓటు హక్కు నమోదు చేయించుకునేందుకు స్థానిక విద్యా వనరుల కేంద్రంలో కేంద్రం ఏర్పాటైంది. దీనిని ఎంఈవో ఆనంద్‌కుమార్ శనివారం ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 19: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని జానకీపురంలో శనివారం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వెంకట రత్నం, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

టేకులపల్లి, అక్టోబర్ 19: స్థానిక కోదండ రామాలయం వారాంత సంత ప్రాంగణంలో కమ్యూనిటీ టాయిలెట్, విలేజ్ హబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలాన్ని ఎంపీ డీవో రవీంద్రరావు శనివారం పరిశీలించారు. పంచాయితీ కార్యదర్శి దీప్తి పాల్గొన్నారు.

వైద్య శిబిరం

చంద్రుగొండ, అక్టోబర్ 19: మండలంలోని సీతాయిగూ డెంలో శనివారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ ఆసు పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక శనివారం నిర్వ హించారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

కుమ్రం భీంకు నివాళి

దమ్మపేట, అక్టోబర్ 19: సమర యోధుడు. ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీమ్ వర్ధంతి సందర్భంగా దమ్మపే టలోని విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు శని వారం పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆదివాసీ నాయకులు కొర్సా వెంకటేష్ దొర, బండారు సూర్యనారా యణ, కుంజా చిన్నబాబు, పెనుబల్లి ప్రసాద్, అప్పిరెడ్డి, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

24న ఆయుర్వేద వైద్య శిబిరం

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 19: ఈ నెల 24న జేకే సీఈ ఆర్ క్లబ్‌లో ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. షుగర్, పక్షవాతం, చర్మం, ఎయిడ్స్ తదితర వ్యాధి పీడితులు ఉపయోగించుకోవా లని కోరారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 19: పాత కొత్తగూడెం లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్‌ను ఎంఈవో డాక్టర్ ఎం.ప్రభుదయాళ్ శనివారం పంపిణీ చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

24న స్వర్ణోత్సవ సభ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 19: హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 24న జరిగే పీడీఎ స్‌యూ స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ కోరారు. ఈ సభపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రచారం నిర్వ హించారు. నాయకులు ప్రణయ్ కుమార్, రఘు, శోభ తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వస్తు సామగ్రి పంపిణీ

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 19: మండలంలోని జగదాం బగుంపు ఎంపీపీఎస్ విద్యార్థులకు దాసరి అజయ్, మేఘన దంపతులు శనివారం వస్తు సామాగ్రి కిట్లను పంపిణీ చేశా రు. కిట్‌లో బ్యాగు, షూస్, సాక్స్, నోట్ బుక్స్ తదితరాలు ఉన్నాయి. చంద్రమౌళి, వసంత, పెద్దూరి వెంకటనర్సయ్య, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పూల దుకాణానికి వేలం

ఇల్లెందు, అక్టోబర్ 19: స్థానిక హరిహర క్షేత్రం ప్రాంగ ణంలోని పూల దుకాణాన్ని రెండేళ్లపాటు నిర్వహించేందుకు టెండర్ కం బహిరంగ వేలాన్ని ఈ నెల 21న నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భీమవరపు సూర్య ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.5వేలు ధరా వతు చెల్లించి పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

21న కొత్తగూడెంలో ఐద్వా రాష్ట్ర మహాసభలు

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 19: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర మహాసభలు ఈ నెల 21న కొత్తగూడెంలో జరుగుతాయ ని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ తెలిపారు. కొత